## క్లుప్తంగా

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



**వెల్దండ:** మండలంలోని బండోనిపల్లి గ్రామానికి చెందిన జానకమ్మకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ రూ.16వేల చెక్కును శుక్రవారం మాజీ సర్పంచ్ అంజయ్య అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, నిరంజన్, లింగం ముదిరాజ్, ఆనంద్, రవి, లింగమయ్య, అంజల్ తదితరులు ఉన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తాడూరు:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నాగర్‌కర్నూరల్ జిల్లా పరిధిలోని సబ్‌స్టేషన్లలో మరమ్మతుల నిమిత్తం ఉదయం 8:30 గంటల నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీరాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు ఎంగంపల్లి, ఐతోలు, మేడిపూర్ గ్రామాలలోని సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు.

**నాగర్‌కర్నూల్‌రూరల్:** జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సబ్‌స్టేషన్ పరిధిలో మండలాలకు, గ్రామాలకు శనివారం విద్యుత్ స రఫరా నిలిపివేస్తునట్లు ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8:30 గంటల నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు పేర్కొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**మన్ననూర్:** ఐటీఐ ఉత్తీర్ణులై వివిధ పరిశ్రమలలో అప్రెంటిస్ షిప్ శిక్షణ కోసం 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు మన్ననూర్ ఆర్ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎస్‌పీ లక్ష్మణస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. వెబ్‌సైట్ httpr://apprenticerhipindia.orf నందు అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం సెల్: 8096035178, 9492182944 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

### నేత్రదానం చేసిన కుటుంబసభ్యులు



పద్మమ్మ (ఫైల్)

**నాగర్‌కర్నూల్ క్రైం:** జిల్లా కేంద్రంలోని సంత బజార్ కాలనీకి చెందిన పద్మమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందడంతో ఆమె కళ్లను కుటుంబసభ్యులు ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్‌కు దానం చేసారు. బాధిత కుటుంబసభ్యులు జిల్లా నేత్రాధికారి కొత్త బాలాజీని సంప్రదించగా ఆయన మహబూబ్ నగర్ నుంచి ఐ డోనేషన్ అధికారిని పిలిపించి మృతిచెందిన పద్మమ్మ రెండు కార్నియాలను కుటుంబసభ్యుల అనుమతితో సేకరించారు.

### వయసు పెంపును విరమించుకోవాలి

**నాగర్‌కర్నూల్‌రూరల్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయసును మరో రెండేళ్ల పాటు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని జాతీయ బీసీ సంఘం ఉమ్మడి జిల్లా నాయకలు కాళ్ల నిరంజన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నిరంజన్ యదవ్, అరవిందచారి పాల్గొన్నారు.

### మాదిగ పేరును వాడుకోవడం సరికాదు

**అచ్చంపేట:** అచ్చంపేట భ్రమరాంబ ఆలయం వద్ద నిర్వహించిన ప్రభోత్సవంతో గొడవ జరిగితే మాదిగ పేరు చెప్పుకొని రాజకీయ లబ్ధిపొందేందుకు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు యత్నిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు అంతటి మల్లేష్ ఆరోపించారు. శుక్రవారం అచ్చంపేటలో విలేకరులతో మాట్లాడుతూ మాదిగ కార్డును వాడుకుంటూ లేనిపోని ఆరోపణలు చేయడం సరికదాన్నారు. ఎస్సీ విభాగం అధ్యక్షుడు చింతల రాజ్‌గోపాల్, మశన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గంట్ల సునీల్, పోలిమేర రాజు పాల్గొన్నారు.

### వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

**మన్ననూర్:** నల్లమల లోతట్టు ప్రాంతం అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈగలపెంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వటువర్లపల్లి గ్రామానికి చెందిన మేతరి ఉసేన్ గ్రామంలోని బస్ స్టాప్ వద్ద పల్లీలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. నాలుగు రోజుల నుంచి ఇంటికి వెళ్లకపోవడంతో ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఉసేన్ భార్య శివలీల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు.

# మహిళల అభ్యున్నతే లక్ష్యం



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్:** మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని సర్వేనంబర్ 368లో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం కోసం స్థలాన్ని కలెక్టర్ బదావత్ సంతోష్, రెవెన్యూ, మున్సిపల్ పంచాయతీరాజ్, డీఆర్‌డీఏ అధికారులతో ప్రాథమిక స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిళా శక్తి భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తామన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన, సామాజిక పురోగతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మహిళ సాధికారిత పెంపొందించే దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తోందన్నారు. భవనంలో మహిళలకు ఉపాధి అవకాశాలు, శిక్షణ, సామాజిక పరమైన ప్రోత్సాహం, వారి సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ నరేష్‌బాబు తదితరులు ఉన్నారు.

## మాజీ సీఎం జ్యోతిబసుకు నివాళి



నాగర్‌కర్నూల్‌లో జ్యోతిబసుకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

**నాగర్‌కర్నూల్‌రూరల్:** జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం జ్యోతిబసు 15వ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద రైతుల, కార్మికుల కోసం నిరంతరం పాటుపడ్డారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్ శ్రీనివాసులు, పాదిల రామయ్య, అశోక్, అంతటి కాశన్న, వెంకటయ్య, శివుడు తదితరులు పాల్గొన్నారు.

**జ్యోతిబసు అడుగుజాడల్లో నడుద్దాం**

**పెంట్లవెల్లి:** పశ్చిమబెంగాల్ మాజీ సీఎం జ్యోతిబసు అడుగుజాడల్లో నడుద్దామని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో జ్యోతిబసు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడారు. క్రమశిక్షణకు మారుపేరు జ్యోతిబసు అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి ఎం తిమ్మస్వామి, గోవిందమ్మ, మహబూబ్ పాషా, లక్ష్మయ్య, కురుమయ్య, రాజు, సుంకన్న, భగత్, చెన్నమ్మ, చిట్టెమ్మ ఎంకమ్మ, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### మాతా శిశుమరణాల నివారణకు కృషి



**నాగర్‌కర్నూల్ క్రైం:** మాతా శిశుమరణాల నివారణకు కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకటదాసు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ, వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మాత శిశు మరణాలపై ఏఎన్‌ఎంలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రక్త, మూత్ర పరీక్షలు, రక్తపోటు, మధుమేహం పరీక్షల గురించి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్మాన్ సంస్థ శిక్షకులు డాక్టర్ స్రవంతి, డా.సంతోష్, డాక్టర్ భీమానాయక్, ప్రోగ్రాం అధికారులు డా. లక్ష్మణ్, డా. రవికుమార్, ఏఎస్‌ఎం, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆన్‌లైన్ యాప్‌లతో మోసపోతున్న యువత

**అచ్చంపేట రూరల్:** తక్కువ పెట్టుబడితో, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సంపాదించాలన్న ఆశతో యువత ఆన్‌లైన్ యాప్‌లలో పెట్టుబడులకు ఆకర్శితులవుతున్నారు. మొదట్లో డబ్బులు వస్తున్నా... క్రమేణా యాప్‌లు మాయమవుతున్నాయి. దీంతో పెట్టుబడి పెట్టిన వారు లబోదిబోమంటున్నారు. తాజాగా శుక్రవారం అచ్చంపేటలో ఇలాంటి మోసమే బయటపడింది. పట్టణంలోని ఓ కాలనీకి చెందిన కొందరు ఓ యాప్‌లో పెట్టుబడి పెట్టి మోసపోయారు. అనంతరం యాప్‌లు పని చేయకపోవడంతో మోసపోయామని గ్రహించి లబోదిబోమంటున్నారు. ఈ విషయమైన సీఐ రవీందర్‌ను వివరణ కోరగా యాప్‌లో పెట్టుబడి పెట్టి మోసపోయిన బాధితులు ఇప్పటివరకు ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

### విజేతకు సన్మానం

**అమ్రాబాద్:** ఉప్పునుంతల మండలం తాడూరు, పదర మండలం ఉడిమిళ్లలో నిర్వహించిన బండలాగుడు పోటీలలో విజేతగా నిలిచిన అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గ్రామానికి చెందిన కడారిబాలయ్యను శుక్రవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. మల్లేష్, బాలింగయ్యయాదవ్, సోమయ్యయాదవ్, లింగయ్యయాదవ్, శ్రీనివాసులుయాదవ్ తదితరులు ఉన్నారు.

### మహాసభలను విజయవంతం చేయాలి

**నాగర్‌కర్నూల్‌రూరల్:** ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్వహించే సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత పిలుపునిచ్చారు. శుక్రవారం బొందలపల్లి గ్రామశాఖ సమావేశంలో మాట్లాడారు. ఆర్ శ్రీనివాసులు, రామయ్య, అశోక్, శివకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

### పాడి గేదెలకు బీమా ట్యాగింగ్



**బిజినేపల్లి:** మండలంలోని వట్టెం, గుడ్లనర్వ గ్రామాల్లో శ్రీనిధి ద్వారా కొనుగోలు చేసిన పశువులకు శుక్రవారం బీమా ట్యాగింగ్ ప్రక్రియ నిర్వహించారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యదర్శి మాధవి, కవిత, స్వాతి, సంఘ సభ్యులు, లీడర్లతో శ్రీనిధి మేనేజర్ విక్రమ్ కుమార్ సమావేశం అయ్యారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## విద్యా సామర్థ్యాలను మెరుగుపర్చాలి



నవోదయ విద్యాలయంలో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ రమేష్‌కుమార్

**కందనూలు:** విద్యా సామర్థ్యాలను మెరుగుపర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని డీఈఓ రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో డీఈఓ కార్యాలయంలో ధర్మ టీచర్స్ యూనిటీ(డీటీయూ) ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని, విద్యార్థులకు దేశభక్తి, సంస్కృతి సాంప్రదాయాలను తెలపాలన్నారు. కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనిటీ జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి నిరంజన్, ప్రధాన కార్యదర్శి కూరాకుల ఆంజనేయులు, నోడల్ అధికారి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

**డీఈఓ ఆకస్మిక తనిఖీ**

**బిజినేపల్లి:** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని డీఈఓ రమేష్‌కుమార్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యాలయంలో స్టోర్ రూంను, కిచెన్, లైబ్రరీ, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రమాణాలను, బోధన పద్ధతులను పరీక్షించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వసతులను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి



సభ్యత్వం డబ్బులు చెల్లిస్తున్న యూనియన్ సభ్యులు

**అచ్చంపేట రూరల్:** జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

**డివిజన్ కమిటీ ఎన్నిక**

అధ్యక్షుడిగా రేసోజు సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి వెంకటయ్య, కోశాధికారిగా లక్ష్మీపతి, ఉపాధ్యక్షుడిగా ప్రభాకర్, వెంకటేష్, తాహేర్, హరీష్, సహాయ కార్యదర్శులుగా రాములునాయక్, రవీందర్, సాధిక్, గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, రాజు, వెంకటేష్, గౌరవ సలహాదారులుగా బాల్‌రాజు, శేఖర్, ప్రచార కార్యదర్శులుగా ఎగ్బాల్, సహజానందం, మండలాల కన్వీనర్లుగా ఆంజనేయులు(అచ్చంపేట), నిరంజన్‌గౌడ్(బల్మూర్), ప్రవీణ్(పదర), బుచ్చయ్య(అమ్రాబాద్), బాలరాజు (ఉప్పునుంతల), శంకర్‌నాయక్(లింగాల), నరేష్(చారగొండ), నరేష్(వంగూరు)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సభ్యత్వ డబ్బులను చెల్లించారు. నాయకులు పవన్, రమేష్, శ్రీధర్, నారాయణరావు, కుమార్, నాగేశ్వర్‌రావు, రాజశేఖర్, భరత్, రవి, శ్రీను, అరవింద్ పాల్గొన్నారు.

**సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి**

**కల్వకుర్తిరూరల్:** సభ్యత్వ నమోదును వేగవంతంగా చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రాములు, కర్ణయ్య, బచ్చురామకృష్ణ, శ్యాంసుందర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రైతు భరోసా సర్వే



వెల్దండ మండలం గుండాలలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనునాయక్



పెద్దకొత్తపల్లి మండలం బాచారంలో..

**సాక్షి, నెట్‌వర్క్:** జిల్లా వ్యాప్తంగా అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సర్వే శుక్రవారం కొనసాగింది. కల్వకుర్తి మండలం మార్చాల, వెల్దండ మండలం గుండాలలో ఆర్డీఓ శ్రీనునాయక్, పెద్దకొత్తపల్లి, బాచారంలో తహసీల్దార్ జేకే మోహన్ సర్వేను పరిశీలించారు. అదేవిధంగా తెలకపల్లి, లింగాల, తాడూరు, చారకొండ, ఉప్పునుంతల, అమ్రాబాద్‌లతో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు.

## లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రశాంత్

**కల్వకుర్తి టౌన్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రశాంత్ నియమితులయ్యారు. శుక్రవారం గాంధీభవన్‌లో లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డికి, టీపీసీసీ లీగల్ సెల్‌కు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



కల్వకుర్తిలో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి:** మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో రూ.14 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ సుందరీకరణకు పాటుపడుతానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ సౌజన్య, సూర్య ప్రకాష్ రావు, సైదులు గౌడ్, మధు, శ్రీను, కిషోర్ రెడ్డి, తాహెర్ అలీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**ఈదమ్మ మాందాత దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**కల్వకుర్తిరూరల్:** మండలంలోని తాండ్రలో ఈదమ్మ మాందాత దేవాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావంతో మెలగాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యేకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితివిజయ్‌కుమార్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా**

**కల్వకుర్తి టౌన్:** పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ఆయన మున్సిపల్ చైర్మన్ సత్యం, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. త్వరలో మరిన్ని నిధులతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం మున్సిపాలిటీలో రూ.89లక్షల డీఎంఎఫ్‌టీ, రూ.1.17 కోట్ల ఎస్‌డీఎఫ్ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, ఏఈ షబ్బీర్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## పాంపాండ్‌లతో భూగర్భ జలాలు



పాంపాండ్ పనులు చేపడుతున్న ఫౌండేషన్ సభ్యులు

**మన్ననూర్:** వ్యవసాయ పొలాల్లో పాంపాండ్ నిర్మాణాలు చేపడితే భూగర్భ జలాలు పెంపొందుతాయని ఐసీఐసీఐ ఫౌండేషన్ ప్రతినిధులు గంగాధర్, అంతయ్య తెలిపారు. శుక్రవారం మన్ననూర్ గ్రామానికి చెందిన రైతు సంగి సైదులు వ్యవసాయ పొలంలో పాంపాండ్‌ను ఏర్పాటు చేశారు. బోరు బావులలో నీటి నిల్వలు పెంపొందడంతో పాటూ వ్యవసాయ పొలం సాగుకు కొంత తేమను కలిగి ఉంటుందన్నారు. అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, ప్రశాంతినగర్, వటువర్లపల్లి, మాచారం, వెంకటేశ్వర్లబావి తదితర గ్రామాల్లో ఇప్పటివరకు సుమారు 100 వరకు పాంపాండ్‌లు నిర్మించామన్నారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులు, రవి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గంధోత్సవం



అమ్రాబాద్‌లో గంధోత్సవం నిర్వహిస్తున్న ముస్లింలు

**కొల్లాపూర్:** పట్టణంలో ఖాదర్‌పాషా దర్గా ఉర్సులో భాగంగా శుక్రవారం గంధోత్సవం నిర్వహించారు. జామె మసీద్ నుంచి దర్గా వరకు గంధాన్ని ఊరేగించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఖాజాచావుష్, హాషం షత్తారీ, జాఫర్, యాసీన్, అహ్మద్‌ఘోరీ, నయూమ్, రహీం, బీఖాన్, ఖాదర్‌పాషా, తదితరులు ఉన్నారు.

**దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**అమ్రాబాద్:** మండల కేంద్రంలో హజరత్ నిరంజన్ షావలి గంధోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యువకులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఊరేగింపు అనంతరం గంధోత్సవాన్ని రంగాపూర్‌లో నిర్వహించే ఉర్సుకు తరలించారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు నాయక్ సర్దార్, గంధోత్సవ కమిటీ అధ్యక్షుడు కలీమ్, అల్లిపాషా ఇదాయత్‌అలీ, మునవర్‌అలీ, ఇస్మాయెల్, ఖైరత్, జావేద్, అస్సన్, తయ్యబ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న రాజేష్‌రెడ్డి తదితరులు

**కల్వకుర్తిరూరల్:** మండలంలోని తర్నికల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని తోటపల్లికి చెందిన బంగారయ్య, మహేష్, నాగమ్మలు మృతిచెందగా శ్రీపతికి తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరి రూ.3 లక్షల చొప్పున పరిహారం చెల్లించేవిధంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే సూచన మేరకు శుక్రవారం బాధిత కుటుంబాలకు తోటపల్లి మాజీ సర్పంచ్ పసుల రాజేష్‌రెడ్డి రూ.6 లక్షల అందజేశారు. మిగతా డబ్బులను త్వరలోనే అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

### వేరుశనగ క్వింటాల్ రూ.7,029



**కల్వకుర్తి రూరల్:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుశనగ క్వింటాల్ గరిష్ఠంగా రూ.7,029, కనిష్ఠంగా రూ.6,000 ధర లభించింది. మార్కెట్‌కు 78 మంది రైతులు 942 క్వింటాళ్ల వేరుశనగను విక్రయానికి తీసుకువచ్చారు. వేరుశనగ పంట పూర్తయ్యే వరకు ప్రతిరోజు వ్యవసాయ మార్కెట్‌లో క్రయవిక్రయాలు ఉంటాయని మార్కెట్ కార్యదర్శి భగవంత్ తెలిపారు.

### 'వ్యవసాయ కూలీల ఆకలి కేక' ప్రారంభం



ఆకలికేక యాత్రను ప్రారంభిస్తున్న నాయకులు

**తాడూరు:** మండల కేంద్రంలో శుక్రవారం బీఎంపీ ఆధ్వర్యంలో 'వ్యవసాయ కూలీల ఆకలికేక' యాత్రను పార్లమెంట్ ఇన్‌చార్జ్ విజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా షరతులు లేకుండా పేదలందరికీ రూ.12 వేలు ఇవ్వాలన్నారు. పార్లమెంటు పరిధిలోని కూలీల చైతన్య ఆకలికేక యాత్రను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మశన్న, అంబేద్కర్ సంఘం నాయకులు మహేష్, జగన్, వెంకటయ్య, బాలయ్య, కురుమయ్యలు పాల్గొన్నారు.

### ఎక్సైజ్ పోలీసుల దాడులు



నిందితుడితో ఎక్సైజ్ సిబ్బంది

**పెంట్లవెల్లి:** స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కొల్లాపూర్, గద్వాల ఎక్సైజ్ పోలీసులు, డీటీఎఫ్ బృందాలు మండలంలోని ఎంగంపల్లి, జటప్రోల్ గ్రామాల్లో శుక్రవారం దాడులు నిర్వహించారు. 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. జటప్రోల్ గ్రామానికి ఒకరు బైక్‌పై సారా తీసుకొని వెళ్తుండగా పట్టుకొని అతని నుంచి 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకునట్లు పోలీసులు తెలిపారు. బైక్‌ను సీజ్ చేసి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ సీఐ నాగిరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ బాలకృష్ణారెడ్డి, సీఐ సైదిరెడ్డిలు పాల్గొన్నారు.

### కల్లు దుకాణం సీజ్



దుకాణంలో కల్లు నమునాలు సేకరిస్తున్న అధికారులు

**బిజినేపల్లి:** మండలంలోని లట్టుపల్లికి చెందిన కల్లు దుకాణంలో గల కల్లు సీసాలో పాము ఉండడంతో ఆ దుకాణాన్ని ఎక్సైజ్ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. గురువారం లట్టుపల్లికి చెందిన ఒక వ్యక్తి కల్లు తాగడానికి వెళ్లగా.. సీసాలో చనిపోయిన పాము కనిపించింది. విషయం తెలుసుకున్న బిజినేపల్లి ఎక్సైజ్ ఎస్ఐ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం తెల్లవారుజామునే కల్లు దుకాణానికి చేరుకుని కల్లు సీసాల నుంచి నమూనాలను సేకరించారు. అనంతరం కల్లు దుకాణాన్ని సీజ్ చేశారు. కల్లు నమూనా పరీక్షల అనంతరం కల్లు దుకాణం యజమానిపై తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

| | | |
|---|---|---|
| నాగర్‌కర్నూల్ | జె. సంపత్ కుమార్ | - 88865 67081 |
| కొల్లాపూర్ | వై. కురుమూర్తి | - 79979 58205 |
| అచ్చంపేట/కల్వకుర్తి | యం. విజయ్ | - 99630 23777 |

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

యాడ్స్ మేనేజర్ 9951602829

పి. మధుసూదన్ గౌడ్: 90100 06785